# మంత్రి కేటీఆర్ రోడ్‌షో సక్సెస్



బీబీపేట్‌లో మంత్రి కేటీఆర్‌కు స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు



ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రి కేటీఆర్

బీబీపేట్/భిక్కనూరు, నవంబర్ 18 : కామారెడ్డి నియోజకవర్గంలో కేటీఆర్ తలపెట్టిన రోడ్ షో సక్సెస్ అయ్యింది. రోడ్డు మార్గంలో వచ్చిన ఆయనకు మహిళలు మంగళహారతులు, బోనాలతో స్వాగతం పలికారు. పెద్ద మల్లారెడ్డి గ్రామం నుంచి మొదలు పెడితే రోడ్ షో ముగిసిన బీబీపేట వరకు అడుగడుగునా అపూర్వమైన ఆదరణ కనిపించింది. వృద్ధులైతే గులాబీ జెండా ను మెడలో వేసుకొని కేటీఆర్ కార్యక్రమానికి స్వచ్ఛందంగా రావడం కనిపించింది. పింఛన్లను రూ.5వేలకు పెంచుతున్నట్లుగా కేటీఆర్ చెప్పినప్పుడు వారి మొఖాల్లో ఆనందం కనిపించింది. గ్రామాల్లో డప్పుల మోత, గులాబీ శ్రేణుల నృత్యాలతో సందడి చేశారు. పలు చోట్ల గులాబీ సైనికుల డ్యాన్సులకు కేటీఆర్ సైతం జతకలిసి ఉత్సాహం నింపారు. జడ్పీ వైస్ పరికి ప్రేమ్‌కుమార్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, ఎంపీపీ బాలమణి, వైస్ ఎంపీపీ రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకట్‌గౌడ్, ప్రజాప్రతినిధులు, మహిళలు కేటీఆర్‌కు ఘనంగా స్వాగతం పాలికారు. అనంతరం బీబీపేట్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన జూనియర్ కళాశాలలో లెక్చరర్ల పోస్టులను మంజూరు చేయాలని జనగామ గ్రామానికి చెందిన తిమ్మయ్యగారి సుభాష్‌రెడ్డి మంత్రి కేటీఆర్‌ను కోరారు. ఎన్నికల తర్వాత మంజూరు చేస్తామని కేటీఆర్ తెలిపారు.

**కేసీఆర్ కామారెడ్డి నుంచి పోటీ చేయడం మా అదృష్టం**
**- ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్**

సీఎం కేసీఆర్ కామారెడ్డి నుంచి పోటీ చేయడం మా అందరి అదృష్టమని ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ అన్నారు. సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. మూడోసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేయ డం మన అందరి బాధ్యత అన్నారు. కాంగ్రెస్ మాటలు నమ్మి ఆగం కావద్దన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు నర్సింగరావు, ఎంజీ వేణుగోపాల్ గౌడ్‌తోపాటు ఎమ్మెల్యే గంప తనయుడు గంప శశాంక్, ఎంపీపీలు, జడ్పీటీసీలు, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



బీబీపేట్ రోడ్‌షోలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్



పెద్దమల్లారెడ్డిలో బోనాలతో ఊరేగింపుగా వస్తున్న మహిళలు



జనగామ మర్రి వద్ద మంత్రి కేటీఆర్‌కు స్వాగతం పలుకుతున్న తిమ్మయ్యగారి సుభాష్‌రెడ్డి వర్గీయులు

## కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

### సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ



సమావేశంలో మాట్లాడుతున్న సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ

కామారెడ్డి, నవంబర్ 18 : కేసీఆర్‌ను ఎరుకలు భారీ మెజార్టీతో గెలిపించాలని సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ అన్నారు. జిల్లా కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గతంలో అనేక ప్రభుత్వాలు ఎరుకలను చిన్నచూపు చూశాయన్నారు. ఎరుకల వారు పందులను కాస్తూ జీవనాన్ని కొనసాగించే వారని, గత ప్రభుత్వాలు పందులను నిషేధించాయని అన్నారు. కానీ.. సీఎం కేసీఆర్ వచ్చిన తర్వాత ఎరుకలు ఫామ్‌లలో పందులను పెంచి జీవనాన్ని కొనసాగించాలని సూచించారని, దీని కోసం ఎరుకల సాధికారత స్కీంను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రూ.60 కోట్లు కేటాయించి ప్రతి ఎరుకల బిడ్డ ఆర్థికంగా ఎదిగేలా మంచి స్కీం ఏర్పాటు చేశారని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి ఎరుకలు సొసైటీ ద్వారా ఈ స్కీంను పొందే అవకాశం కల్పించారని తెలిపారు. ప్రతి మండలానికి ఒక సొసైటీని ఏర్పాటు చేసిందని చెప్పారు. ఇందులో 2 నుంచి 5 ఎకరాల భూమిని కేటాయించిందన్నారు. సీఎం కేసీఆర్ స్వయంగా కామారెడ్డిలో పోటీ చేయడం ఇక్కడి ప్రజల అదృష్టమని అన్నారు. ఎరుకల జాతి వారే కాకుండా అన్ని వర్గాల వారు కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ప్రతిపక్షాలు కులవృత్తులను అవహేళన చేస్తున్నాయని తెలిపారు. బంగారు తెలంగాణ కావాలనే ఉద్దేశంతో కులవృత్తులను కేసీఆర్ ప్రోత్సహిస్తున్నారన్నారు. వ్యవసాయాధారిత పరిశ్రమలను పెట్టాలని మొట్టమొదట ప్రతి పాదించింది కేసీఆరేనని అన్నారు. రాష్ట్రంలో గజ్వేల్, సిరిసిల్ల, సిద్దిపేట ఎలా అభివృద్ధి చెందిందో కామారెడ్డి కూడా అంతకన్నా ఎక్కువగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు.

## విద్యార్థులకు హక్కుల గురించి అవగాహన ఉండాలి



మాట్లాడుతున్న ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి టిఎస్‌పి భార్గవి

కామారెడ్డి, నవంబర్ 18 : కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని సరంపల్లి వద్ద ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి భార్గవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులకు బాలల హక్కులు, గిరిజనుల హక్కులపై అవగాహన ఉండాలని అన్నారు. కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ న్యాయవాది రమేశ్ చంద్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ న్యాయవాది పల్లె చిరంజీవి, న్యాయవాదులు సిద్దిరాములు, ఆజాద్, దేవేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో పలువురు చేరిక



గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ప్రభ్వు విప్ గంపగోవర్ధన్

కామారెడ్డి, నవంబర్ 18 : కామారెడ్డి పట్టణంలోని పలువురు బీఆర్ఎస్ పార్టీలో శనివారం చేశారు. పట్టణంలోని ప్రముఖ ఆర్యవైశ్యులు విశ్వనాథుల రాజేందర్, శ్రీను, యాద అంజయ్య, విరమల్లి శ్రీను, ఆదిమూలం శశీధర్, కోవూరి శ్రీను, పిప్పిరి శేఖర్ తదితరులు కేసీఆర్‌కు మద్దతుగా ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ముజీబుద్దీన్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

**ఎంపీపీ నర్సింగ్‌రావు సమక్షంలో..**

మాచారెడ్డి, నవంబర్ 18 : మండలంలోని అక్కాపూర్ గ్రామానికి చెందిన 50 దళిత కుటుంబాలు శనివారం ఎంపీపీ లోయపల్లి నర్సింగ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చింతల బుచ్చిరెడ్డి, గడ్డం బాబు, శ్రీనివాస్‌రెడ్డి, ఎల్లయ్య, శ్యాం తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

కామారెడ్డి/మాచారెడ్డి/కామారెడ్డి రూరల్/బీబీపేట్/ రాజంపేట్ , నవంబర్ 18 : కామారెడ్డి జిల్లా కేంద్రంలోని 33, 34, 36వ వార్డులు, మాచారెడ్డి, కామారెడ్డిరూరల్, దోమకొండ, రాజంపేట్, బీబీపేట్ మండల కేంద్రాలతో పాటు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు సీఎం కేసీఆర్‌కు మద్దతుగా శనివారం జోరుగా ప్రచారం నిర్వహించారు. కామారెడ్డిలో మున్సిపల్ చైర్‌పర్సన్ జాహ్నవి ప్రచారం నిర్వహించారు. కామారెడ్డిలో 300 మంది ఆర్యవైశ్యులు కేసీఆర్‌ను గెలిపించాలని కోరుతూ బైక్ ర్యాలీ, కారు బొమ్మతో ప్రచారం చేశారు. మాచారెడ్డి మండలం గజ్యానాయక్ తండా గ్రామంలో సర్పంచ్ హంజీజినాయక్, కామారెడ్డి మండలం రాఘవపూర్‌లో సర్పంచ్ సాగర్‌గౌడ్, దోమకొండలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగ్ర మధుసూదన్ రావు, బీబీపేట్ మండలంలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. రాజంపేట మండలం ఎల్లారెడ్డి నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. జాజాల సురేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బాణాల గంగారెడ్డి, ఆలకొండ రమేశ్, ప్రణీత్ రెడ్డి, సాయిరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.



కామారెడ్డి పట్టణంలో ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ జాహ్నవి





పట్టణంలో కారు బొమ్మ, బైక్‌లతో ప్రచారం నిర్వహించిన ఆర్యవైశ్యులు